# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వనము చిట్టబ్బాయి**




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 24**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో కామర్స్-1, కంప్యూటర్ సైన్స్-1, కంప్యూటర్ అప్లికేషన్-1, హార్టికల్చర్-1, హిస్టరీ-1, ఫిజికల్ డైరెక్టర్-1,లైబ్రరీ సైన్స్-1,మ్యాథ్స్-1, సంబంధించి అతిధి అధ్యాపకులను నియమిస్తున్నట్లు తెలిపారు. అరత కలిగిన అభ్యర్థులు ఈనెల 27 సాయంకాలం ఐదు గంటల లోపు కళాశాల ఆఫీస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

## ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులో అప్రమత్తమైన

# పోలీస్ బలగాలు!

*28 నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలు!*

*వారోత్సవాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు!*

*ఏఓబి కి అదనపు బలగాల తరలింపు విస్తృత గాలింపు చర్యలు!*








**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు,పెన్ పవర్, జులై 24**

జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టు అమర వీరుల వారోత్సవాలను నిర్వహించాలని మావోయిస్టు అగ్రనేత గణేష్ పిలుపు మేరకు ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు లో పోలీసులు అప్రమత్తమయ్యారు. వారోత్సవాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా భారీ ఎత్తున ఏఓబి సరిహద్దులకు బలగాలను తరలించి విస్తృతంగా గాలింపు చర్యలను నిర్వహిస్తున్నారు.ముందు జాగ్రత్త చర్యగా అల్లూరి జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రత్యేక బలగాలను తరలించి గ్రామ గ్రామాన జల్లెడ పడుతున్నారు. మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలను జరుపుకుందాం అంటూ మావోయిస్టు అగ్రనేత గణేష్ పిలుపునిచ్చిన నేపథ్యంలో గత కొంతకాలంగా మావోయిస్టు కదలికలు లేకుండా ప్రశాంతంగా ఉన్న అల్లూరి జిల్లా మళ్లీ మావోయిస్టుల పిలుపుతో అలజడి మొదలైంది. ప్రస్తుతం అల్లూరి జిల్లాలో మావోయిస్టుల కదలికలు పెద్దగా లేకపోయినా పోలీసు అధికార యంత్రాంగం మాత్రం తీసుకోవాల్సిన ప్రతిష్ట భద్రత చర్యలను తీసుకుంటున్నారు.ముందు జాగ్రత్త చర్యగా మావోయిస్టు హిట్ లిస్టులో ఉన్న వివిధ పార్టీల నాయకులకు ఈ వారోత్సవాలు పూర్తయ్యే వరకు మారుమూల ప్రాంతాలకు వెళ్ళవద్దని నోటీసులు అందిస్తున్నారు.ముఖ్యంగా గూడెం కొత్త వీధి,చింతపల్లి కొయ్యూరు,ముంచంగిపుట్టు, పెదబయలు మండలాలలోని ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలకు ఆనుకొని ఉన్న పలువురు నాయకులకు ఈ నోటీసులు పోలీసులు అందజేస్తున్నారు. వారోత్సవాలు ముగిసే వరకు సురక్షితమైన మైదాన ప్రాంతాలకు తరలి వెళ్లాలని అలాగే ఎట్టి పరిస్థితుల్లోనూ మారుమూల ప్రాంతాలకు వెళ్ళరాదని ముందుగానే తెలియజేస్తున్నారు. అలాగే ఈ వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు విధ్వంసకర సంఘటనలకు పాల్పడే అవకాశం ఉందని ఇంటిలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో అటువంటి సంఘటనలు జరగకుండా ఏరియా డామినేషన్ ప్రోగ్రాం కింద అన్ని ప్రాంతాలలోనూ విస్తృతంగా వాహనాల తనిఖీ చేపడుతూ అనుమానితుల వివరాలను ఆరాతీస్తూ గాలింపు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టు వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ అయితే ప్రతిసారి మావోయిస్టులు ఎక్కడ వారోత్సవాలు నిర్వహించకుండా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని తిప్పుకొట్టడం పోలీస్ బలగాలు చేపడుతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో మారుమూల ప్రాంతాల గిరిజనులు గ్రామాలు బిక్కుబిక్కు మంటూ ఈ వారం రోజులు కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి నెలకొంది.కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న విధంగా మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలైన మారుమూల గ్రామాలలో మావోయిస్టు వారోత్సవాలు వచ్చాయంటే ఇక ఆ ప్రాంత గిరిజనుల వెన్నులో వణుకు పుట్టినట్టే! ఎటుపక్క నుండి ఏ ఉపద్రవం ముంచుకొస్తుందో అన్న భయాందోళనలు ఆయా మారుమూల ప్రాంత గిరిజనులు నెలకొన్నాయి.



## అసెంబ్లీలో పోర్టు కాలుష్యంపై

# గళం విప్పిన ఎమ్మెల్యే వంశీకృష్ణ




**విశాఖ తూర్పు పెన్ పవర్ 24**

అసెంబ్లీ సమావేశాల్లో పోర్టు కాలుష్యంపై దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గళం బుధవారం వినిపించారు. దక్షిణ నియోజకవర్గంలో హెచ్పి సిఎల్, ఎస్సార్, వేదాంత, విశాఖ కంటైనర్ టెర్మినల్ వంటి కొన్ని కంపెనీలు బెర్తలు తీసుకొని ఉన్నాయని, కోరమండల్ ఫెర్టిలైజర్స్ కూడా అక్కడే ఉందని చెప్పారు. 33 బెర్తల్లో 20 బెర్తలు మాత్రమే పొల్యూషన్ కు సంబంధించి కార్గోలు హ్యాండ్లింగ్ చేస్తున్నాయని, మిగిలినవన్నీ ఆయిల్, క్రూడ్ ఆయిల్, ఎల్పిజి ఉన్నాయని తెలిపారు. ఈ 20 బెర్తలకు సంబంధించి పోర్టు యాజమాన్యం జాగ్రత్తలు తీసుకున్న సౌత్ నియోజకవర్గం లో కాలుష్యం వస్తుందని చెప్పారు. పొల్యూషన్ కార్గోలు స్టోరేజ్ కు కోర్టులో పది షెడ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, అలాగే విశాఖ కటైనర్, వేదాంత, వైజాగ్ సి పోర్ట్ వంటి ప్రయివేట్ బెర్తులు పొల్యూషన్ నిబంధనలు పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సార్ కంపెనీ మినహా మిగిలిన కంపెనీలు ఒక మొక్క నాటిన దాఖలాలు లేవని చెప్పారు. పోర్టుకు ఒక పక్క మాత్రమే7.5 మీటర్లు ఎత్తున గోడ నిర్మించారని, ఈ గోడను పోర్టు చుట్టు నిర్మించాలని కోరారు. విదేశాల్లో పొల్యూషన్ కార్గోలు ట్యాంకుల ద్వారా అన్లోడ్ చేస్తారని, ఇతర అన్లోడ్ విధానం పోర్ట్ లో ప్రవేశ పెడితే పొల్యూషన్ తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. అండర్ గ్రౌండ్ లో పొల్యూషన్ సంబంధించి స్టాక్స్ భద్రపరచడం వల్ల పొల్యూషన్ కంట్రోల్ చేసే అవకాశం ఉందని తెలిపారు. అమ్మోనియం నైట్రేట్, పొల్యూషన్ కార్గోలు ఖాళీ స్థలాలలోని ఆయా షెడ్లలో స్టాక్ పెట్టుకుంటే పొల్యూషన్ తగ్గుతుందని చెప్పారు. పొల్యూషన్ భరిస్తున్న దక్షిణ నియోజకవర్గం ప్రజలు కంపెనీలకు ఉద్యోగాలు అడిగితే ఇవ్వడం లేదని వెల్లడించారు. ఔట్సోర్సింగ్ సంస్థలు తక్కువ వేతనాలు ఇచ్చి, అందులో కూడా రూ. 2000 కమిషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. తమ ప్రాంతంలో లబ్ధి పొందుతున్న కంపెనీలు స్థానిక ప్రజలకు డైరెక్ట్ ఎంప్లాయ్మెంట్ ఇవ్వాలని కోరారు. విశాఖ కంటైనర్ టెర్మినల్ వాహనాలు మత్స్యకార గ్రామాల మీదగా ప్రయాణించడం ద్వారా ఆ వాహనాల టైర్లకు పట్టిన నల్ల మట్టి కూడా కాలుష్య కారణం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా పోర్టులో వ్యాపారం చేస్తున్న కంపెనీలు కాలుష్య నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకునేలా చూడాలన్నారు.

## మహా వృక్షం నిష్క్రమణ....

# గిరిజనుల అంతులేని వేదన





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 24**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం గూడెం కాలనీలో బోడ కొండమ్మ శాంబారీ దేవి ఆలయం వద్ద గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బుధవారం ఉదయం లక్షల మందికి నీడ నిచ్చిన మహ వృక్షం నిష్క్రమించింది. గూడెం కోలని బోడకొండమ్మ శాంభరి దేవి ఆలయం ఎదురుగా వందల ఏళ్ల నుంచి ఉన్న ఈ భారీ నున్నకోప్పుల మామిడి చెట్టు, వేసవిలో ఎంతోమంది బాటసారులకు,వాహన చోదకులకు, చిరు వ్యాపారులకు, ఎన్నో పశు పక్ష్యాదులకు సేదదీరేందుకు నీడ నిచ్చేది. మన్యంలో మండల కేంద్రంలో,ఉపాధ్యాయలు, కార్మిక, కర్షకులు, పార్టీలకు అతీతంగా ఎవరైనా, ఎటువంటి ఉద్యమం, పోరాటాన్ని మొదలుపెట్టాలంటే సెంటిమెంట్ గా ఈ చెట్టునుంచే ప్రారంభించేవారు. నీడనివ్వడంతోపాటు పచ్చదనంతో ఎంతో ఆహ్లాదకరంగా ఉండే ఈ భారీవృక్షం నేలకూలడంతో ఆప్రాంతమంతా బోసిపోయింది. ఇంతటి చారిత్రక నేపథ్యం, సెంటిమెంట్ ఉన్న ఏళ్లనాటి మహా వృక్షం నేలకులడంతో ఏదో కోల్పోయమనే భావనతో స్థానిక గిరిజనులకు వేధన మిగిల్చింది.చిన్నపిల్లలు మొదలుకొని పెద్దవారి వరకు ఆ మహావృక్షంలో ప్రత్యేక అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు.చెట్టు నేల కూలడంతో ఏదో కోల్పోయినట్లుగా ప్రజలు మదన పడుతున్నారు.

# గెస్ట్ అధ్యాపకులుగా దరఖాస్తు ఆహ్వానం

**అరకులో పెన్ పవర్ 24**



అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఉపాధ్యాయులుగా పని చేయుటకు విద్యా అరత కలిగిన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవలనీ స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె భరత్ కుమార్ నాయక్ బుధవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు, కళాశాలలో తెలుగు,ఇంగ్లీష్ ,కామర్స్,బోటనీ, లైబ్రరియన్ , ఫిజికల్ డైరెక్టర్ సబ్జెక్టులలో బోధించుటకు అతిథి అధ్యాపకులను నియమించుటకు అరత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు 27 జూలై 2024 శనివారం సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని, బుధవారం స్థానిక పత్రిక విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు, ఆసక్తిగల అభ్యర్థులు అరత కలిగిన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చుని కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ తెలిపారు.

## విద్యుత్ లేక అంధకారంలో మగ్గుతున్న

# బూసిపుట్టు పంచాయతీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల

**10 రోజులుగా విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు**

**రాత్రి పూట కొవ్వొత్తుల వెలుగులో జనజీవనం**

**లైన్ మెన్ కు బ్రతిమాలాడిన పట్టించుకోలేదని ఆవేదన**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 24**

బూసిపుట్టు పంచాయతీ కేంద్రంతో పాటు పలు గ్రామాలు, ప్రభుత్వ పాఠశాలలో పది రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం బూసిపుట్టు పంచాయతీ ప్రజలు కె దనుర్జాయ్, డేవిడ్, కే బాలు, కే మీనా రావు, కే భీమన్న, వి మధు, బి సోమేశ్ విలేకరులతో మాట్లాడుతూ గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో పంచాయతీ ప్రజలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు అంధకారంలోనే మగ్గుతున్న పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహంలో విద్యుత్ సౌకర్యంలేక విద్యార్థులు చీకటిలోనే రాత్రి సమయంలో ఆహారం తినే పరిస్థితి. చదువుకోవాలన్న, బహిర్భూమికి బయటికి వెళ్లాలన్న విష సర్పాల భయంతో విద్యార్థులు చీకట్లోనే మగ్గుతున్న పరిస్థితి ఉందని వారు తెలిపారు. గ్రామంలో పరిస్థితి మరి దయనియంగా ఉందని, భారీ వర్షాలతో కూడిన ఈదురు గాలులతో విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలోనే చీకటిలోనే కొవ్వొత్తుల సహాయంతో రాత్రి సమయంలో ఆహారం తినే పరిస్థితి నెలకొందని వారు పేర్కొన్నార. అనేకమార్లు విద్యుత్ లైన్ మెన్ లకు సంప్రదించినప్పటికీ పది రోజులు గడుస్తున్నప్పటికీ కనీస స్పందన లేకపోవడం చాలా విచారకరమన్నారు. దీంతోనే చేసేదిలేక పత్రికల్లో వార్తలు వస్తే అప్పుడైనా స్పందిస్తారని విలేకరుల ముందు వచ్చే పరిస్థితి వచ్చిందని వారు అన్నారు. ఇప్పటికైనా సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది స్పందించి మారుమూల బూసిపుట్టు పంచాయితీ కేంద్రంతో పాటు ప్రభుత్వ వసతిగృహం, పలు గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

## జీ.వీ.ఎం.సీ కమిషనర్ తో కలిసి సమీక్ష, పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ






**విశాఖ సిటి, పెన్ పవర్, జూలై 24**

జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, అన్ని విభాగాల అధికారులు సమ న్వయంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రయవేటు సంస్థల్లో స్వచ్ఛంద పారిశు ధ్య చర్యలు చేపట్టాలని, ఫ్రైడే డ్రై డే తప్పకుం డా పాటించాలని ఆదేశించారు. క్లీన్ విశాఖ, క్లీన్ అవర్ ఆర్గనైజేషన్ మోటోతో అందరూపని చే యాలని నిర్దేశించారు. సీజనల్ వ్యాధుల నేప థ్యంలో బుధవారం సాయంత్రం జీ.వీ.ఎం.సీ కమిషనర్ తో కలిసి కలెక్టరేట్ మీటింగ్ హాలులో వివిధ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా పా టించాల్సిన పద్ధతులపై, అవలంబించాల్సిన విధానాలపై కలెక్టర్ మార్గదర్శకాలు జారీ చేశారు. కేవలం ఒక్క వైద్యారోగ్య, మలేరియా విభాగంతోనే ప్రజల ఆరోగ్య పరిరక్షణ సాధ్యం కాదని అన్ని విభాగా ల అధికారులు భాగస్వా మ్యం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపు నిచ్చారు. పాఠశా లల్లో, కళాశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, కార్పొరేట్ సంస్థల పరిశరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. టైర్లలో నీరు నిల్వ ఉండటంలో వల్ల దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.అందరిలో చైతన్య నింపాలని, స్వచ్ఛంద పారిశుద్ధ్య చర్యలు చేపట్టేలా అవగా హన కల్పించాలని హితవు పలికారు. కాలువ ల్లో చెత్త వేయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి గంబూ షియా చేపలను విడిచిపెట్టాలని చెప్పారు. దోమల లార్వా వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా జ్వరాల కేసులు నమోదైతే సంబంధి త విభాగం అధికారులకు సమాచారం తెలియ జేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశిం చారు. ప్రయివేటు ఆసుప త్రులపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అలాగే వసతి గృహా ల్లో, ఆసుపత్రుల్లో దోమ తెరలని, మెస్ లను వినియోగించాలని సూచించారు. ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. పట్టణ మురికి వాడలపై దృష్టి సారించి ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సమావేశంలో భాగంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బ్లీచింగ్ చల్లాలని, సురక్షిత తాగునీరు సరఫరా చేయా లని చెప్పారు. ఏ రోజు తాగునీరు ఆ రోజే సర ఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జీ.వీ. ఎం.సీ కమిషనర్ కు సూచించారు. జీ.వీ. ఎం.సీ కమిషనర్ పి. సంపత్ కుమార్ మాట్లా డుతూ పట్టణంలోని ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ పారిశు ద్ధ్య చర్యలు చేపడతామని చెప్పారు. ప్రజలు కూడా బాధ్యతగా మెలగాలని, ఎక్కడబ డితే అక్కడ చేత్త వేయరాదని, ముఖ్యంగా కాలు వల్లో చెత్త వేయరాదని హితవు పలికారు. ఎక్క డైనా అనుకోని విధంగా జ్వరాలు కేసులు నమో దైతే ఆ చుట్టు పక్కల ప్రాంతంలో శానిటైజ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నా రు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో వ్యవహరించి వ్యాధులు ప్రబలకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ ఎం.హెచ్వో .పి. జగదీశ్వరరావు, జిల్లా మలేరియా నివారణ అధికారి తులసి, కెజీహెచ్ సూపరింటెండెంట్ కె. శివానంద, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీ.వీ.ఎం.సీ నూతన కమిషనర్ పి.సంపత్ కుమార్ని

### మర్యాద పూర్వకంగా కలిసి నా పారిశ్రామిక ప్రాంతం కార్పొరేటర్లు



**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 24**

జీ.వీ.ఎం.సీ నూతన కమిషనర్ను బాధిత్యలు చేపట్టిన సంపత్ కుమార్ ని పారిశ్రామిక ప్రాంత కార్పొ రేటర్లు మర్యాదపూర్వకంగా కలిసి అభినంద నలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేసిసాల్వ తో సత్కరించారు అనంతరం పారిశ్రామిక ప్రాం తంలో ఉన్న సమస్యలను కమిషనర్ కి వివరి స్తూ కూటమి ప్రభుత్వంలో పారిశ్రామిక ప్రాంతం మరింత ప్రగతి బాటలో నడుస్తాయని విశ్వాస న్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 40 వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు 57 వ వార్డు కార్పొరే టర్ ముర్రు వాణి నానాజీ 58 వ వార్డు కార్పొరే టర్ గులిగిండల లావణ్య 60 వ వార్డు కార్పొ రేటర్ పి వి సురేష్ 62 వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు మరియు దాడి సత్యనారా యణ, పుర్రి సురేష్ యాదవ్, గులిగిండల కృష్ణ.

## ఊపందుకున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు

### అరకు పార్లమెంటు వర్కింగ్ కమిటీ మెంబర్ గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 24**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు విరివిగా సాగుతున్నాయని అరకు పార్లమెంటు వర్కింగ్ కమిటీ మెంబర్ గొర్లే వీర వెంకట్ మీడియాకు తెలిపారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ వంపూరి గంగులయ్య సూచనల మేరకు క్రియాశీలక సభ్యత్వాలు చేపడుతున్నామని వివరించారు. అధిష్టానం ఆదేశాలను అనుసరించి ఈ కార్యక్రమాన్ని విరివిగా చేపడుతున్నామని వివరించారు. గూడెం కొత్తవీధి మండలంలో యువకులు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి విరివిగా క్రియాశీలక సభ్యత్వాలు చేయించుకుంటున్నారని తెలిపారు.పార్టీలకు అతీతంగా అందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ఈ నెల 28వ తారీకు వరకు నిర్వహించటం జరుగుతుందని వివరించారు.

# కేంద్ర బడ్జెట్లో ఆదివాసీలకు మోసం

**అరకులోయ పెన్ పవర్ 24**



కేంద్రం బడ్జెట్లో ఆదివాసులకు కేటాయించిన 13000 కోట్లు అంకెల గారడిగా మిగిలిందని, గిరిజనులకు బడ్జెట్లో మోసం చేశారని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఆదివాసి గిరిజనులకు మా తమ్ముడు వేల కోట్ల రూపాయలు కేటాయించామని గత బడ్జెట్ కన్న 4.31 శాతం అధికమని కేంద్ర గిరిజన మంత్రి ప్రకటించడాన్ని అంకెల గారడీతో ఆదివాసులకు మోసాగించే బడ్జెట్ అని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ తెలిపారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపులో ఆదివాసీల జనాభ ప్రాతిపదికన 8.3 శాతం కేటాయింపులు ఉండాల్సి ఉండగా జనాభా ప్రతిప్రతిగా బడ్జెట్ కేటాయింపులు జరగలేదని గత బడ్జెట్లో ట్రైబల్ మినిస్ట్రికి కేటాయించింది 12461 కొట్ల రూపాయలని ఖర్చు చేసిందని కేవలం 7605 కోట్లు మాత్రమే 39 శాతం నిధులు ఖర్చు చెయ్యలేదని గత సంవత్సర బడ్జెట్లో (పీవిటిజి) ఆదివాసీలకు జన్మన్ అభియాన్ పథకంలో కేటాయించిన 24 వేల కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేశారని నిధులు విడుదల చేయ్యడంలేదని ఆ పథకంలో నిర్మించిన ఇల్లలకు మౌలిక వసతులకోసం నేటికీ నిధులు విడుదల చేయలేదని ఆదివాసీ గ్రామంలో రోడ్లు లేక అంబులెన్స్ అందుబాటులో రాక డోలి మోతలే శరణ్యమవుతుందని అల్లూరి జిల్లాలో 25 వేల ఇల్లులు మంజూరు చేసిన నేటికీ నిధులు లేక మధ్యలో ఇల్లు నిర్మాణం నిలిచి పోయాయని మౌలిక వసతులైన సీసీ రోడ్లు,స్వచ్ఛ మైన మంచినీరు, గ్యాస్,విద్యుత్ విద్య,వైద్యం పారిశుధ్యం,కమ్యునికేషన్ కనెక్టివిటీ కల్పించడం సామాజిక,ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచడానికి స్థిరమైన జీవన అభివృద్ధి కల్పించడమే ముఖ్యమని ఈ పథకం ముఖ్య ఉద్దేశంగా గత నవంబర్ 15 తేదిన దేశవ్యాప్తంగా 100 ఆదివాసీ జిల్లాల్లో ప్రధాని వర్చువల్ గా ప్రారంభించారని అల్యూరి జిల్లా కొత్త బల్లుగుడ గ్రామంలో ప్రారంభించారని ఆదివాసీ పథకాలు ప్రచార ఆర్భాటం తప్ప కేటాయింపులు లేదని ఆదివాసీ ప్రాంతంలో విద్య,వైద్య సదుపాయాలు లేనికారణంగా అనేక మంది ఆదివాసీలు మరణిస్తున్నారని విద్యాలయాల్లో మౌలిక వసతులు లేక విద్యావ్యవస్థ కుంటు బడుతుందని ఈ ఏడాది బడ్జెట్ లో పీవిటిజీ ఆదివాసీలకు దేశ వ్యాప్తంగా 64 వేల గ్రామాలకు 5 కోట్ల ఆదివాసీలకు ప్రధాన మంత్రి జన్మాన్ యోజన లబ్ధి చేకూరుతుందని ఆర్భాటంగా ప్రకటించడం ఆదివాసీలకు మోసాగించడమేనని 10 ఏళ్ళు బిజెపి పాలనలో గిరిజన యూనిర్సిటీకి నిధులు కేటాయింపులేదనీ నేటికీ పునాది పూర్తికాలేదని జివో నంబర్ 3 చట్టబద్ధత,నాన్ షెడ్యూల్ గ్రామాలు షెడ్యూల్ ప్రాంతంలో కలపడం ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తారని ఆశించిన ఆదివాసీలకు నిరాశ కలిగించిందని కేంద్ర బడ్జెట్లో ఆదివాసీలకు అటవీ ఉత్పత్తుల మద్దతు ధరకు నిధులు కేటాయించలేదని మాయ మాటలు మిగిలిందని,కేంద్ర బడ్జెట్ ఆదివాసీ ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని ఎన్నికలనంతరం ఆదివాసులకు బడ్జెట్లో న్యాయం జరుగు తుందని, భారీగా నిధులు వస్తాయని, విభజన చట్టంలోని ఉన్న పోల వరం ప్రాజెక్టు,గిరిజన యూనివర్సిటీ ,వెనకబడిన ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తారని ఆశించిన ఆదివాసులకు నిరాశ మిగిలిందని బడ్జెట్లో మాటలతో సంతృప్తి పరచకుండా స్పష్టమైన నిధులు కేటాయించి ఖర్చు చేయాలని కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన పార్టీలు ఒత్తిడి తేవాలని, పార్లమెంటులో మన రాష్ట్ర గిరిజన,ఇతర యంపీలు బడ్జెట్లో న్యాయం కొరకు పోరాడాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

## గిరిజన సహకార సంస్థ నూతన వైస్ చైర్మన్

## మేనేజింగ్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కల్పనా కుమారి



**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 24**

గిరిజన సహకార సంస్థ (జి.సి.సి.) నూతన ఉపాధ్యక్షు లు మరియు మేనేజింగ్ డైరెక్టర్ గా కల్పనా కుమారి, ఐ.ఎ.ఎస్.మంగళవారం న భాధ్యతలు స్వీకరించారు. జి.సి.సి. అధికారులు మరియు సిబ్బంది నూతన ఎం.డి కి సాదరంగా స్వాగతం చెప్పి శుభాకాంక్షలు తెలియజేసారు. విధుల్లోకి చేరిన వెంటనే జి.సి.సి. అధికారులతో సమీక్షా సమావేశము నిర్వహించి, సంస్థ అమలు చేస్తు న్న కార్యక్రమాల గురించి మరియు వివిధ అంశములపై సుదీర్ఘముగా చర్చించారు. అరకు వ్యాలీ కాఫీ, మార్కెటింగ్ మరియు ఇతర అంశములపై ప్రస్తుతం నెలకొన్న సమస్యలపై పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, జిసిసి ప్రధాన కార్యాలయం, క్షేత్ర స్థాయి సిబ్బంది అందరు నిభద్దతతో పనిచేయాలని, తద్వారా సంస్థ పురోభివృద్ధికి, జీవనోపాధుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. గిరిజనుల,సమీక్షా సమావేశానంతరం, గిరిజన సహకార సంస్థ లో విజిలెన్సు, ఫైనాన్సు మార్కె టింగ్, రిటైల్ మార్కెటింగ్, కాఫీ, పరిపాలన, అకౌంట్స్ రవాణా శాఖలను మరియు హట్ అరబికా కాఫీ షాపు, ట్రైఫెడ్ రిటైల్ అవుట్ లెట్ అమ్మకపు కేంద్రాలు తదితర విభాగాలను పరిశీలించారు. లా సన్స్ బే కాలనీ లో జి.సి.సి. యొక్క ఖాళీ స్థలమును పరిశీలించి తదుపరి కార్యాచరణ కొరకు సూచనలు ఇచ్చారు. సంస్థ నూతన ఉపాధ్యక్షులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ గా శ్రీమతి కల్పనా కుమారి, ఐ.ఎ.ఎస్. పదవీ స్వీకారముపై సంస్థ సిబ్బంది హర్షాతి రేకాలు వ్యక్తపరిచారు.

# ప్రజా రోగ్య పరిరక్షణలో ఎన్.జి.ఓ.లు భాగస్వామ్యం కావాలి

### విజ్ఞప్తి చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖ సిటి,పెన్ పవర్,జూలై 24**



ప్రజారోగ్య పరిరక్షణకు ఎన్.జి.ఓ.లు సహకరించాలని, వ్యాధులు ప్రబలకుండా తీసుకునే చర్యల్లో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో బుధవారం సాయంత్రం జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల తో కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఆయన ప్రత్యేకం గా సమావేశమయ్యారు. మలేరియా,డెంగీ, చికె న్ గున్యా, ఇతర సీజనల్ వ్యాధుల నివారణకు జిల్లాలో పలు రకాల చర్యలు చేపడుతున్నా మని, ఇప్పటికే అన్ని విభాగాల అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశామని కలెక్టర్ వారికి వివరించారు. జిల్లా యంత్రాంగం చేపట్టే చర్యల్లో జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు భాగస్వా మ్యం కావాలని, అటు ప్రజలకు, ఇటు అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో జిల్లా మలేరియా నివారణ అధికారి తులసి వివిధ అంశా లపై స్వచ్ఛంద సంస్థ ప్రతిని ధులకు పీపీటీ ఇచ్చారు. వ్యాధులు ప్రబలడానికి కారణా లు, నివారణ మార్గాలను ఆమె వివరిం చారు. పలువురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తమ సలహాలు, సూచనలు ఈ సందర్భంగా అందజేశారు. వారి తరఫున చేపట్టబోయే చర్య లను కలెక్టర్ కు వివరించారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో కేఎన్ఆర్ బేటీ



**గాజువాక: పెన్ పవర్, జూలై 24**

న్యూ ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుని , క్యాంపు కార్యాలయంలో గాజువాక బిజెపి కన్వీనర్ , విశాఖ విమానాశ్రయ సలహాదారు కమిటీ సభ్యుడు కరణంరెడ్డి నరసింగరావు మర్యాదపూర్వకంగా కలిశారు. బోగాపురం ,విశాఖ విమానాశ్రయాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో చినగంట్యాడ మండల ఉపాధ్యక్షుడు బొత్స దిలీప్,అశోకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ జగన్ ధర్నాలో విశాఖ మేయర్





**విశాఖ తూర్పు పెన్ పవర్ జులై 24**

దేశ రాజధాని న్యూ ఢిల్లీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి విశాఖ నగర్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి హాజరయ్యారు. ఏపీలో కూటమి పార్టీలు చేస్తున్న ధ్వంసరచనకు నిరసనగా జగన్ అధ్యక్షతన బుధవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టనున్న విషయం తెల్సిందే. కార్యక్రమంలో భాగంగా మేయర్ దంపతులు హరి వెంకట కుమారి, శ్రీనివాస్ (వైసీపీ సీనియర్ నేత) సహా పలువురు పార్టీ నేతలు ఢిల్లీ వెళ్లారు. అక్కడి వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ను మర్యాద పూర్వకంగా కలుసుకుని కార్యచరణపై జరిగిన చర్చలో పాల్గొన్నారు.

## వి యం ఆర్ డి ఎ సాంకేతిక విభాగపు సమీక్ష నిర్వహించిన మెట్రోపాలిటన్ కమిషనర్






**విశాఖ తూర్పు పెన్ పవర్ జులై24**

విఎన్ఆర్డిఏ సమావేశ మందిరంలో సాంకేతిక విభాగపు సమీక్ష నిర్వహించిన మెట్రోపాలిటన్ కమిషనర్ ఎస్ఆర్ఐ కె యస్ విశ్వనాధన్, ఐఎఎస్ ప్రాధాన్యత క్రమంలో మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం పనులను చేపట్టాలని, పెండింగ్ ఉన్న పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసే విధముగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఉద్యోగభవన్ లోని అన్నిఅంతస్తులు తిరిగి భవన స్థితిగతులను క్షుణ్ణంగా అడిగితెలుసుకున్నారు.

## గ్రంధాలయంలో ఘనంగా అయ్యంకి జయంతి వేడుకలు

**కొయ్యూరు,పెన్ పవర్ జులై 24**

గ్రంధాలయ పితామహా పద్మశ్రీ అయ్యాంకి వెంకటరమణయ్య జయంతి వేడుకలు కొయ్యూరు శాఖ గ్రంధాలయం లో బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రంధాలయంఇంచార్జి అధికారి రాజబాబు,అసిస్టెంట్ అధికారి మున్నీ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల విద్యార్థులతో అయ్యంకి వెంకటరమణయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంధాలయశాఖ ఇంచార్జి అధికారి రాజబాబు మాట్లాడుతూ ఆయుర్వేదం ప్రకృతి వైద్యం లో సిద్దహస్తులు, మరియు గ్రంధాలయం సర్వస్వం అనే పత్రికను నిర్వహించిన గొప్ప నాయకులు ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు మరియు టీచర్స్ పి. సుజాత, కే. అన్నపూర్ణ, రత్నం తదితరులు పాల్గొన్నారు.



## అక్రమనకు గురైన ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు







విశాఖ తూర్పు పెన్ పవర్ జులై 24: తూర్పు నియోజకవర్గం 12 వ వార్డు పెదగదిలి రైతుబజార్ కి ఎదురుగా గెడ్డకి ఆనుకున్న ఉన్న స్థలం కబ్జాకి గురవుతుండడంతో బుధవారం అనిమల్ హస్బెండ్రి అధికారులు డిడి కరుణాకరన్, జెడి రామకృష్ణ తో పాటు సిబ్బంది కబ్జా కి గురవుతున్న స్థలాన్ని పరిశీలించారు.

## "శింగవరం"లో ముమ్మరంగా "పాగింగ్"...



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 24**

మండలంలోని దోమల నివారణలో భాగంగా చీడి పాలెం పంచాయితీ సింగవరం గ్రామంలో ఫాగింగ్ స్ప్రేయింగ్ నిర్వహించారు. ఈ మేరకు పంచాయతీ సర్పంచ్ నత్తూరు సోమన్న దొర పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఆటోలో ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు. తుఫాన్ కారణంగా గత వారం రోజుల నుండి వర్షాలతో పాటు నీరు నిల్వ చేరి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలుగా దోమల నివారణకై ఫాగింగ్ చేపడుతున్నట్టు వారు తెలిపారు. అలాగే మండలంలోని 33 పంచాయితీల్లో ఎంపీడీవో లాలం సీతయ్య ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రతి పంచాయతీల్లో ఫాగింగ్ నిర్వహించాలని పంచాయితీ కార్యదర్శులకు పంచాయతీ సర్పంచులకు తెలియజేశారు. ప్రతి గ్రామాల్లో ఫాగింగ్ నిర్వహిస్తే దోమలను నివారించటం తో పాటు అంటు వ్యాధులు, జ్వరాలు దరిచేరకుండా ఉంటాయని ఆయన తెలిపారు.

## ఎడతెరిపిలేని వర్షాల కారణంగా ప్రభలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చౌడుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ లలిత**

**చింతపల్లిజులై 24 పెన్ పవర్**

ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మేల. లలిత అన్నారు. ఆ పంచాయతీ కార్యదర్శి కిముడు పూర్ణచంద్రరావు అధ్యక్షతన బుధవారం చౌడుపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామసభకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని,. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే గా పాటించాలని సూచించారు. అదే క్రమంలో త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నపాటి వ్యాధులు ప్రబలిన వెంటనే గ్రామాలలోని అంగన్వాడీలు, ఆశ కార్యకర్తలు, వ్యాధుల బారిన పడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తీసుకువెళ్లాలన్నారు. కాశి చల్లార్చిన నీటిని త్రాగాలని, వేడి పదార్థాలను మాత్రమే భుజించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు కరుణానిధి, సీనియర్ నాయకుడు సింహచలం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# పర్యావరణ సంరక్షణ మా ప్రధాన ధ్యేయం

**వస్త్ర సంచుల వినియోగం పర్యావరణహితం.**

**కోరమండల్ ఫెర్టిలైజర్స్ సామాజిక బాధ్యత స్ఫూర్తిదాయకం.**

**జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి.సంపత్ కుమార్.**

**విశాఖ సిటీ, పెన్ పవర్ జూలై 24:**

విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు వస్త్ర సంచుల వినియోగం చాలా అవసరమని, కోరమండల్ ఫెర్టిలైజర్స్ విశాఖ నగరంలో చేస్తున్న సామాజిక సేవ స్ఫూర్తిదాయకమని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. జులై 23 మంగళవారం కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ నగర ప్రజలకు ఉచితంగా అందించేందుకు గా నూ స్వచ్ఛ సర్వేక్షన్ 2024-ఎకో వైజాగ్ పేరున తయారు చేయించిన 30 వేల వస్త్ర సంచులను కమిషనర్ తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎం. జ్ఞాన సుందరం ఇతర ప్రతినిధులు మర్యాదపూర్వ కంగా జీవీఎంసీ నూతన కమిషనర్ కు పూల మొక్కను అందించి అభినందనలు తెలిపారు. నగర పర్యావరణ పరిరక్షణకై ప్రజల అవగాహన కొరకు జీవీఎంసీ సౌజన్యంతో కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ సామాజిక బాధ్యతతో పలు కార్యక్రమాలు ఎల్లప్పుడు చేపట్టడం జరుగు. తుందని, ఆ దిశగా విశాఖ నగర ప్రజలకు అవగాహనపరమైన సందేశాలతో ఇప్పుడు 30 వేల వస్త్ర సంచులను ఉచితంగా అందిస్తున్నా మని అందులో 15 వేల వస్త్ర సంచులు జీ.వీ. ఎం.సీ.కి అందించగా మిగిలిన 15 వేల వస్త్ర



సంచులు కోరమండల్ ప్రతినిధులు మార్కె ట్లో ,నివాసిత ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా అందిస్తామని కమిషనర్ కు వైస్ ప్రెసిడెంట్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ నగర పరిరక్షణకు, పరిశుభ్రతకు, నగరాభివృద్ధికి ప్రజలను చైతన్య పరుస్తూ వారి అవగాహన కొరకు కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత ఎంతో దోహదపడుతుందన్నారు. స్వ . చ్ఛ సర్వేక్షన్ 2024లో విశాఖ నగరం దేశంలో నే ప్రథమ స్థానం సాధన దిశగా జీ.వీ.ఎం.సీ యం త్రాంగం కృషి చేస్తుందని, విశాఖను పర్యావర ణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజా సహకా రమే ముఖ్య భూమికని అన్నారు. విశాఖ నగ రంలో ప్లాస్టిక్




వినియోగానికి స్వస్తి చెబుతూ పర్యావరణహితమైన వస్తువులే వినియోగించే దిశగా ప్రజలను అవగాహన పరుస్తూ కోరమం. డల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ 30 వేల వస్త్ర సంచు లను నగర ప్రజలకు ఉచితంగా అందిస్తున్నం దుకు ఆ కంపెనీ ప్రతినిధులకు కమిషనర్ అభి నందనలు తెలుపుతూ, ఇతర సంస్థలకు, కంపె నీలకు స్ఫూర్తిదాయకమని వారిని కొనియా డారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ మాన్యూఫ్యాక్చరింగ్ హెడ్ ఆర్.శ్రీనివా సరావు, సి ఎస్ ఆర్ డిప్యూటీ మేనేజర్ ఎస్. వి.రమణ, సీనియర్ మేనేజర్ (హెచ్. ఆర్) కె .శ్రీకాంత్, పి.ఆర్ కన్సల్టెంట్ యు.ఎస్. శర్మ పాల్గొన్నారు.

# ఏషియన్ కరాటే ఛాంపియన్ షిప్ లో భారత్ కు కీర్తి కిరీటం



**గాజువాక :పెన్ పవర్,జూలై 24**

ఆసియా ఖండంలో భూటాన్ దేశంలో గల థింపు నగరం లో జూలై 15 వ తేదీ నుంచి 22 వ తేదీ వరకు జరిగిన 8 వ సౌత్ ఏషియన్ కరాటే ఛాంపియన్షిప్ రిఫరీ సెమినార్ యందు మన విశాఖ వాసులు కోచ్ లు అయినటువంటి 5 గురు మాస్టర్స్ పాల్గొని విశిష్టమైన ప్రతిభను కనబరచి భూటాన్ లో మన దేశ ప్రతిష్ట ను ఇనుమడింప చేశారు.ఈ సందర్భంగా న్యాయ నిర్ణేతలుగా , మరియు కోచ్ లు గా ప్రశంసా పత్రాలు ను దక్షిణ ఆసియా ప్రెసిడెంట్ భరత్ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు. అందుకున్న వారిలో విశాఖ జిల్లా ప్రెసిడెంట్ కే .ఏ. రాజు ఏ కె ఎఫ్ జడ్జ్, ఏపీ కెన్యూ రియో కోరాడ.సుమన్ ఏ కె ఎఫ్ కోచ్, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఈన్. డి ప్రవీణ్ ఏ కె ఎఫ్ జడ్జ్, ఏ కె ఎఫ్ జడ్జ్ కే. ప్రసాద్ కుమార్ , ఏ కె ఎఫ్ జడ్జ్ బీ. మురళీ కృష్ణ ఏషియన్ కరాటే ఫెడరేషన్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు .ప్రశంసా పత్రాలు అందుకున్న మాస్టర్స్ అందరిని రాష్ట్ర స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ అయినటువంటి కె మిల్టన్ శాస్త్రి , మరియు స్టేట్ జనరల్ సెక్రెటరీ అయినటువంటి కీర్తన్ ఈ యొక్క ఏషియన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో గెలుపొందిన మరియు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన వారిని అభినందించారు. మాస్టర్లు జాతీయ స్థాయి పోటీలలో ఎన్నో జాతీయ స్థాయి పోటీలలో రిఫరీలు గా పాల్గొని విశిష్టమైన ప్రతిభ పాటవాలు ను కనపరిచి, ఈనాడు ఏషియన్ కరాటే పోటీల్లో కూడా పాల్గొని ఏషియన్ స్థాయిలో సర్టిఫికెట్లు పొందడం జరిగింది వీరిని కరాటే మాస్టర్స్ మరియు తల్లిదండ్రులు అందరు అభినందించారు. భవిష్యత్తులో వీళ్ళు మరింత ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని పలువురు ప్రజా ప్రతినిధులు , వివిధ జిల్లాల కరాటే అసోసియేషన్ మెంబర్స్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పలు విద్యాసంస్థల యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేశారు.

# చిరు ఉద్యోగులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

**అరకులోయ పెన్ పవర్24**

ర్మికులను, చిరుద్యోగులను తీవ్రంగా నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్ అని సిఐటియు అరకులోయ బుధవారం పత్రిక ప్రకటనలో నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ఉపయోగపడే జాతీయ ఆరోగ్య మిషన్, ఐసిడిఎస్, సర్వ శిక్ష అభియాన్, మధ్యాహ్న భోజనం, ఆయుష్మాన్ భారత్ ,తదితర కేంద్ర పథకాలకు కేటాయింపులు పెంచలేదని,ఇది అభివృద్ధికి తోడ్పడకపోగా పథకాలలో పనిచేసే కోట్లాదిమంది చిరు ఉద్యోగులకు వేతనాలు పెరిగే అవకాశం లేదని కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులను చిరు ఉద్యోగులకు నిరాశ కలిగించే విధంగా ఉందని సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బోనంగి చిన్నయ్య పడాలి, వి ఉమామహేశ్వరరావు బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా 2022-2023 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ఉపాధి కి ఖర్చు చేసిన మొత్తం కంటే ఈ బడ్జెట్లో చేసిన కేటాయింపులు తక్కువగా ఉందని ఇలా అయితే ఉపాధి ఎక్కడ పెరుగుతుందని తెలిపారు. విద్య, వైద్యం పై ఖర్చు పెంచలేదని పైగా జిడిపిలో ఆరోగ్యానికి 2.5 కేటాయింపులు ఉండాలని కోరినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. సంపన్నులు కట్టే ప్రత్యక్ష పన్నుల్లో 29 వేలకోట్లు రాయితీలు ప్రభుత్వం ప్రకటించిందని అదేవిధంగా సామాన్య ప్రజలు కట్టే పరోక్ష పన్నుల్లో 8 వేల కోట్లు రాయితీలు




మాత్రమే ఇచ్చిందని అన్నారు. ధనవంతులకి మేలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఉందని అన్నారు. కార్మికులకు సంక్షేమం, కనీస వేతనాలు,ఇతర సమస్యలపై కార్మిక సంఘాలు ఆర్థిక మంత్రికి ముందుగా సమస్యలపై కోర్కెలు పత్రం ఇచ్చిన ప్రభుత్వం కార్మిక సమస్యలుపై స్పందించకపోవడం విచారకరమని తెలిపారు, కేంద్ర ప్రకటించిన కార్మిక వ్యతిరేక బడ్జెట్ను తిరస్కరిస్తున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా గీతం పట్టభద్రుల దినోత్సవం




**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 24**

గీతం పట్టభద్రుల దినోత్సవం 3168 మంది విద్యార్థు లకు డిగ్రీలు. గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయం పట్టభద్రుల దినోత్సవాన్ని (గ్రాడ్యుయేష న్డే) ను బుధవారంఘనంగా నిర్వహించారు. పట్టభ ద్రుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎక్విరస్ గ్రూప్ మాజీ మేనే జింగ్ డైరక్టర్ శిల్పాగుప్తా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. వినూ త్న ఆలోచనలతో అవకాశాలను విద్యార్థులు చేజిక్కించుకోవాలని పిలుపునిచ్చా రు.ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న పలు సవాళ్ళకు పరిష్కా . రం చూపాలన్నారు. గీతం ఇన్ఛార్జి వైస్ఛాన్స్ లర్ ప్రొఫెసర్ వై.గౌత మ్రావు మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయం లో వివిధ కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థు లకు 35.23 కోట్ల రూపాయల మేర స్కాలర్షిప్ లను అందించి ప్రోత్సహించిందని అలాగే 55 మంది పరిశోధకల కు మూర్తి రీసెర్చి ఫెలోషిప్లను అందించామ న్నారు. దేశంలోని ప్రముఖ సంస్థల నుంచి 63 పరిశోధన ప్రాజెక్టులనునిర్వహిస్తున్నామన్నారు. గీతంలో జరుగుతున్న అధ్యయనాలను గుర్తి . స్తూ భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం రూ 13.43 కోట్లతో పర్స్ ప్రోగ్రామ్ (ప్రమోషన్ ఆఫ్ యూనివర్సిటీ రీసెర్చి అండ్ సైంటిఫిక్ ఎక్సలెన్స్) మంజూరు చేసిందని వెల్లడిరచారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషిన్ లెర్నింగ్ రంగంలో స్టార్టప్లను ప్రోత్సహించ . డానికి ఐ%తత%టిబిఐ (ఇన్క్లూజివ్ టెక్నాలజి బిజినెస్ ఇంక్యూబేటర్ కేంద్రాన్ని గీతంలో నెలకొల్పడానికి డిఎస్టి ముందుకు వచ్చిందని తెలిపారు. భారత ప్రభుత్వ టెలీకమ్యూనికేషన్ విభాగం (బిఎస్ ఎన్ఎల్) గీతంలో 5జి టెక్నాలజి అధ్య . యన కేంద్రాన్ని నెలకొల్పిందని వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఆయన గీతం పరిశోధకులు, విద్యా ర్థులు సాధించిన విజయాలను వివరిం చారు. సిలబస్లను, బోధన విధానాలను నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) కు అనుగు ణంగా మార్పు చేశామని తెలిపారు. విశ్వవిద్యా లయం అధ్యా పకులు గడిచిన ఏడాదిలో 2000 పరిశోధన పత్రాలను వెలువ రించారని, 12 కన్సల్టెన్సి ప్రాజెక్టులను నిర్వహి స్తున్నారని తెలి పారు.గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల దినోత్సవంలో 3వేల మందికి పైగా విద్యార్థులు పట్టాలను అందుకున్నారు. గీతం పట్టభద్రుల దినోత్స వంలో గీతం ఉపాధ్యక్షుడు ఎమ్. గంగాధరరావు, కార్యదర్శి ఎమ్.భరద్వాజ, జిమ్సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, విశ్వవిద్యాల యం అకడమిక్ డీన్లు, డైరక్టర్లు సంప్రదాయం గా నిర్వహించిన పట్టభద్రుల దినోత్సవ నడకలో (అకడమిక్ ప్రోసెషన్) లో పాల్గొన్నారు.విశాఖ ప్రాంగణం నుంచి 2023%తత%24 విద్యా సంవత్సరా నికి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ, బి.బిఎమ్, బికామ్ వంటి కోర్సులు పూర్తి చేసిన 2818 మంది పట్టభద్రులకు డిగ్రీలను, 99 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్లను (పి.హెచ్. డి), అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు 44 మంది విద్యార్థులకు బంగారు పతకాలను పట్టభద్రుల దినోత్సవంలో అందజేశారు.

## సాహసం చేసి అమ్మవారి దారకొండకు చేరుకున్న వైద్య సిబ్బంది

**గ్రామంలో వైద్య సేవలు అందించిన వైద్య సిబ్బంది**





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 24**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం అమ్మవారి దారకొండ పంచాయతీ ఏ. దారకొండ గ్రామంలో వైద్య సేవలు అందించేందుకు సపర్ల వైద్య సిబ్బంది సాహసం చేసి గ్రామానికి చేరుకున్నారు. అమ్మవారి దారకొండ సమీపంలో గత ఐదు ఆరు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయి కాలువ ఏర్పడింది. కాలువపై కర్రలు వేసుకుని వాటిపై సపర్ల ఆసుపత్రి పరిధిలోని ఏఎన్ఎంలు కలిమా,లలిత, సచివాలయం ఏఎన్ఎం సత్యప్రభ హెల్త్ అసిస్టెంట్ శివ ఒకరి చేతిలో ఒకరు పట్టుకొని కాలువ దాటి గ్రామానికి వెళ్లి వైద్య సేవలు అందించారు.

## లంబసింగి రూథర్ ఫర్డ్ అతిథి గృహం వద్ద భారీ వృక్షం నేలకూలింది.

**కొర్రు బయలు నుండి తాజంగి రాకపోకలకు అంతరాయం**

**చింతపల్లి జులై 24 పెన్ పవర్**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో అల్లూరి జిల్లాలో సుమారు రెండు వారాలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా నేలలు తడిసి ముద్దయి మన్యప్రాంత రహదారులకు అడ్డంగా భారీ వృక్షాలు నేలకూలుతున్నాయి. ఇందులో భాగంగానే బుధవారం తెల్లవారుజామున కొర్రుబయలు నుంచి లంబసింగి మీదుగా తాజంగి వెళ్లే ప్రధాన రహదారి రూథర్ ఫర్డ్ అతిథి గృహం సూచిక బోర్డు వద్ద భారీ వృక్షం నేలకూలడంతో కొర్రుబయల నుంచి లంబసింగి, తాజంగి రహదారిలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ రహదారి గుండా ప్రయాణించే వాహన చోదకులు, ప్రయాణికులు చింతపల్లి ఎస్సై అరుణ్ కిరణ్ కు సమాచారం అందించారు. స్పందించిన ఆయన ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ గెమ్మేలి న్యాసిరావు పోలీస్ సిబ్బందితో రహదారికి అడ్డంగా పడిన ప్రాంతాన్ని సందర్శించి చుట్టుపక్కల గ్రామస్తులు, జెసిబి సహాయంతో కూలిన వృక్షాన్ని ముక్కలు చేసి తొలగించారు. రహదారులు వద్ద భారీ వృక్షాలు, మరియు విద్యుత్ వైర్లు కూడా దిగిపోవడంతో, రాకపోకలకు అంతరాయం, కలగకుండా పోలీస్ సిబ్బంది వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టి చెట్లను తొలగించి ప్రయాణికులు యధావిధిగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవడం శుభ పరిమాణమని వాహన చోదకులు, ప్రయాణికులు, ఆయా ప్రాంత ప్రజలు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.





# జిల్లాలో 10 వేల మంది యువతకి ఉపాధి కల్పనే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**విశాఖ సిటి, పెన్ పవర్, జూలై 24**

జిల్లాలో వచ్చే ఏడాది మార్చి నాటికి 10 వేల మంది యువత కి శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించే దిశగా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి జి.సాయికృష్ణను ఆదే శించారు. 10 వేల ఉద్యోగాలలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ( ఆర్సే. టి.ఐ ) ప్రోగ్రాం ద్వారా ఎంత మందికి శిక్షణ ఇచ్చి ఉపా ధి కల్పించ గలరో ప్రణాళికను సిద్ధం చేసు కోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్ష తన జిల్లా స్థాయి నైపుణ్యాభి వృద్ధి కమిటీ సమావేశం బుధవారం ఆయన ఛాంబ రులో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో జాబ్ మేళా నిర్వహించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని తెలి పారు. వీటి తో పాటు వచ్చే నెల 15 వ తేదీ తరువాత ప్రతి నెల జాబ్ క్యాలండర్ ను విడు దల చేసేలా ప్రణాళికలు రచించాలన్నారు. జాబ్ క్యాలండర్ నందు తేదీ, సమయం, సంస్థలోని ఉద్యోగాల ఖాళీలు,అర్హతలు తదితర వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు. జాబ్ క్యాలండర్ నందు విడుదల చేసిన పోస్టులన్నీ భర్తీ అయ్యే లా ముందుగానే అభ్యర్థుల దరఖాస్తులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇలా ప్రతి నెలా జాబ్ క్యాలండర్ ను విడుదల చేస్తూ, ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. వివిధ రంగాల్లో ఖాళీ పోస్టుల గురించి ఆయా యాజమాన్యాలతో మాట్లాడి వారికి అవస రమైన సిబ్బంది,



విద్యార్హతలు, పోస్టులు తదితర వివరాలు సేకరించి, అందుకు తగిన విధంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే విద్యార్హతలకు అనుగుణంగా వచ్చే ఉపాధి అవకాశాలపై అభ్యర్థులకు స్కిల్ గైడెన్స్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. 10వ తరగతి తదుపరి విద్యార్థులకు కేరీర్ కు ఉప యోగపడేలా కేరీర్ గైడెన్స్ కూడా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ సీ.హెచ్.గణపతి, ఏ.పీ. ఐ.ఐ.సి జోనల్ మేనేజర్



ఆర్.మురళీ మోహన్, డీఆర్డిఏ పథక సంచాలకులు ఎం.ఎస్.శోభా రాణి, ఎస్బీ.ఐ ఆర్సేటిఐ డైరక్టర్ బి.విజయ కుమార్,నాక్ అసిస్టెంట్ డైరక్టర్ ఎస్వి.ఎల్బి రవికుమార్, ఎం.ఎస్. ఎం.ఈ ట్రైనింగ్ సెంటర్ కన్సల్టెంట్ అడ్మిన్ హెచ్.కాలేబు,ఎస్సీ కార్పొరే షన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎం.సత్య పద్మ, బిసీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచా లకులు ఆర్.ప్రసాద్, సాంకేతిక విద్య శాఖ ప్రిన్సి పల్ డా. కె.నారాయ ణరావు,ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్ వై.ఉమాశం కర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అధికారులతో అత్యవసర సమావేశం

## పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ప్రజలకు అందుబాటు లో ఉండాలి

## ఎంపీడీవో కిరణ్ కుమార్, తహసిల్దార్ రఫీజాన్, ఎస్సై రవీంద్ర.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 24**

మండలంలోగల 23 పంచాయతీల కార్యదర్శులు, విఆర్ఓలతో భారీ వర్షాలకు పంట నష్టాలపై మండల అభివృద్ధి అధికారి కిరణ్ కుమార్, మండల తహసిల్దార్ అజ్జు రఫీ జాన్, ఎస్ఐ కె రవీంద్ర అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... పంచాయతీ పరిధిలో గిరిజన రైతులు పండించిన పంటలు తడిసి నేలమట్టమైనవి, గృహాలపై తదితర నష్టాలు వాటిల్లితే నివేదికలను మండల స్థాయి అధికారులకు వాటి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మారూముల ప్రాంత ప్రజలు అత్యావసరమైతేనే తప్ప బయటకు రావద్దని, వరద ఉధృతికి గెడ్డలు దాటకుండా ఉండాలని ప్రజలకు సూచనలు అందించాలన్నారు. గిరిజన మత్స్యకారులు చేపలు వేటకు వెళ్లకుండా సమాచారం అందించాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ఆయా పంచాయతీ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆస్తి, ప్రాణ నష్టములు వాటిలితే తక్షణమే అధికారులు దృష్టికి సమాచారం అందించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అప్పల స్వామి, పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు పాల్గొన్నారు.

# ది ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై ,24**

ఒంగోలు ది ఫోటో - వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక ఏ వన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేశారు. అసోసియేషన్ సభ్యులు జెమిని శ్రీనివాసరావు, మట్టా సత్యం, ఉదయ్ హరిబాబులతో పాటు సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా దగ్గుపాటి వెంకట్రావు,ఉపాధ్యక్షులు ఉప్పుటూరి చంద్ర,సెక్రటరీ దొడ్డా చంద్రశేఖర్,టెజరర్ షేక్ రసూల్,జాయింట్ సెక్రటరీ1. చెన్నుపాటి భాస్కరరావు,2. గోపి శెట్టి శ్రీనివాసరావు లను ఎన్నుకున్నారు.అనంతరం నూతనముగా ఎన్నికైన అధ్యక్షులు దగ్గుపాటి వెంకట్రావు మాట్లాడుతూ ఏకగ్రీవముగా ఎన్నుకొన్నందుకు అసోసియేషన్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.వెల్ఫేర్ కార్యక్రమాలు నిర్వహిస్తూ సభ్యులందరి అందుబాటులో ఉంటూ అసోసియేషన్ ను అందరికి ఆదర్శముగా ముందుకు నడుపుతాము అని తెలియచేశారు.అనంతరం సినీయర్ ఫోటో గ్రాఫర్స్ పద్మ స్టుడియో మహేశ్వరరావు,స్టార్ స్టుడియో రామచంద్రరావు, రేఖా స్టుడియో లక్ష్మయ్య, గోపికృష్ణ స్టుడియో గోపి,సిరి వీడియో రమేష్ లను సన్మానం చేసి వందన సమర్పణ చేశారు.శర్వాణి సురేష్, (పాత కమిటి సెక్రటరి) ఈ కార్యక్రమంలో కతారి లక్ష్మణరావు, సారిక శ్రీను, నిమ్మగడ్డ రమేష్, బంగారు, మన వెంకటేష్ ప్రదీప్, మరియు ఒంగోలు నగరములోని ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ కలర్ ల్యాబ్స్, మిక్సింగ్ సెంటర్స్, ఫోటో గూడ్స్, ఫ్రేమ్ వర్క్స ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.




# "రేవళ్ల "లో ప్రాధమిక పాఠశాల ఏర్పాటుకు చర్యలు

## జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు



**కొయ్యూరు,పెన్ పవర్ జులై 24**

మండలంలోని కొంతకాలంగా పాఠశాల సౌకర్యం లేని రేవళ్ళ లో స్థానికులు సహకరిస్తే కొత్త పాఠశాల ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించునున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మజీరావు అన్నారు.గత రెండేళ్లు గా రేవళ్ళ లో ఏడెడ్ ప్రాధమిక పాఠశాల మూతపడటంతో ఆ చుట్టూ పక్కల గ్రామాల్లో చదివే దాదాపు 150 మంది పిల్లలకు చదువుకునే అవకాశం లేక 10 కిలోమీటర్లు దూరం లో ఉన్న రాజేంద్రపాలెం ,నిమ్మలపాలెం, కాకరపాడు పాఠశాలకు వెళ్లి అష్టకష్టాల్లో కొందరే వెళ్లి చదువుకోగా, మరి కొందరు డ్రాపవుట్ గా మిగిలిపోతున్న పరిస్థితి పై రేవళ్లు పరిసర గ్రామాల పిల్లలు తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలు పై బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజీరావు రేవళ్ళ లో మూతబడిన ఏడెడ్ పాఠశాల పై గ్రామస్తులతో విచారణ జరిపారు. ప్రస్తుతం పాఠశాల ఏర్పాటు కు అవసరమైన పక్క భవనం ఉన్నప్పటికీ ఏడెడ్ యాజమాన్యం ఆ భవనాన్ని ప్రభుత్వం నకు అప్పగించేలా కొరతామని ఇస్తే తిరిగి తక్షణమే పాఠశాల ప్రారంభిమని లేని యెడల గ్రామస్తులు ఏధైనా ప్రత్యామ్నాయం గా పాక లేక షెడ్యూ నిర్మించి ఇస్తే నెలలోగా ఇక్కడపాఠశాలఉపాధ్యాయలు, ఇతర సౌకర్యం తో తిరిగి పునః ప్రారంభం చేస్తామని డిఈఓ తెలిపారు. ఏడాదిలోగా ప్రభుత్వం కొత్త పాఠశాల మంజూరు చేస్తుండదని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ డిఈఓ దర్యాప్తు లో ఎం ఈ ఓ రాంబాబు పాల్గొన్నారు. అనంతరం ఎంఈఓ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి, ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ... డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి విధిగా పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ కోటేశ్వరరావు, కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి, సీఆర్పీలు పరమేశ్వరరావు, పడాల్, సీతారాం ,కళ్యాణి, ఆదిలక్ష్మి, రత్నం, భాను ,పలువురు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

# గ్యాస్ అధికారుల తప్పిదానికి...గ్యాస్ వినియోగదారులకు తిప్పలు

## తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రావు



**చింతపల్లి జులై 24 పెన్ పవర్**

చింతపల్లి గ్యాస్ డివిజన్ అధికారుల తప్పిదానికి గ్యాస్ వినియోగదారులకి తిప్పలు తప్పడం లేదని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రావు అన్నారు. బుధవారం ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ లతో కలిసి వారు మాట్లాడుతూ చింతపల్లి డివిజన్ పరిధిలోని గూడెం కొత్త వీధి, సీలేరు, కొయ్యూరు ప్రాంతాల ప్రజల సౌకర్యంగా చింతపల్లి డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ డివిజన్ పరిధిలోని జీకే వీధి, చిత్రాలగొప్పు ప్రాంతాలలో గ్యాస్ వినియోగదారుల సౌకర్యార్థం గ్యాస్ గోదాములు ఏర్పాటు చేసిన అధికారులు అక్కడ నుంచే ఆ ప్రాంతాల ప్రజలకు గ్యాస్ సరఫరా చేసేవారన్నారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మూడు ఉచిత గ్యాస్ బండలకు సంబంధించి గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ చేయించుకోవలసి రావడంతో చింతపల్లి జికే వీధి కొయ్యూరు మండలాలకు సంబంధించి సుమారు 17వేల పైచిలుకు గ్యాస్ వినియోగదారులు గ్యాస్ గోదాముల చుట్టూ ఈకేవైసీ కోసం పడిగాపులు కాస్తున్నారాన్నారు. చింతపల్లి కి సంబంధించిన అధికారులు చేసిన తప్పిదాల వలన వినియోగదారులను ఈ కే వైసీ కోసం జీకే వీధి, చిత్రాలగొప్పు వెళ్లాలని అధికారులు సూచిస్తుండడంతో, గ్యాస్ వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారని, అధికారులు చేసిన ఇటువంటి తప్పిదాలు వలన వినియోగదారులు తిప్పలు పడవలసిన పరిస్థితి దాపురించిందని, ఏ ప్రాంతంలో గ్యాస్ వినియోగదారులకు ఆ ప్రాంతంలోనే గ్యాస్ ఈ కేవైసీ చేసే విధంగా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఆ విధంగా కాకుండా వినియోగదారులను ఇబ్బంది పెట్టి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా చేయడం సరికాదని, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి గ్యాస్ వినియోగదారుల కు ఈ కేవైసీ లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు కోరారు.

## ఈఎంఆర్ అభివృద్ధికి కృషిచేసిన

# పూర్వ ప్రిన్సిపాల్ అన్నామణి సేవలు

**చింతపల్లి, జూలై 24 పెన్ పవర్**

ఏకలవ్య ఆదర్శ నివాసానుబంధ పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన పూర్వ ప్రిన్సిపాల్ బి. అన్నామణి సేవలు మరువలేనివని సీనియర్ ఉపాధ్యాయుడు ఎం. లోవరాజు అన్నారు. బుధవారం బదిలీపై రం పచోడవరం గురుకుల పాఠశాలకు వెళుతున్న ప్రిన్సిపాల్ అన్నామణిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సీనియర్ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ 2019లో ఈఎంఆర్ పాఠశాల నూతనంగా ఏర్పాటు చేశారని, నాటి నుంచి ప్రిన్సిపాల్గా అన్నామణి విధులు నిర్వహిసు ఉన్నారన్నారు. భవనాలు, కనీస పర్నీచర్. ఉపాధ్యాయులు లేకపోయినప్పటికీ ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాఠశాల పురోగతికి ప్రత్యేక కృషి చేశారన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన గుణా త్మక విద్యను అందించడంలో ఆమెకు సాటిలేరన్నారు. ప్రస్తుతం గిరిజన ప్రాంతంలో చింతపల్లి ఈఎం ఆర్ ప్రథమ స్థానానికి తీసుకొచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. బదిలీపై వెళుతున్న ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తన సర్వీసులో చింతపల్లి ఈఎంఆర్ పాఠశాలలో పనిచేసిన కాలం ఎన్నడూ మర్చిపోలే నన్నారు. తల్లిదండ్రులు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో ఐదేళ్ల పాటు




ప్రిన్సిపాల్గా సమర్థ వంతంగా విధులు నిర్వహించానన్నారు. ఈకార్యక్రమంలో నూతన ప్రిన్సిపాల్ అజయ్ కుమార్, సీని యర్ ఉపాధ్యాయుడు ఈశ్వరరావు. అధ్యాపకులు ఐజక్ పాల్గొన్నారు.

# భారీ వృక్షం విరిగిపడి నేలకొరిగిన విద్యుత్ స్తంభం

## కరెంటు సరఫరాకు తీవ్ర అంతరాయం

## విద్యుత్ సరఫరాకు అహర్నిశలు కష్టపడుతున్న విద్యుత్ సిబ్బంది





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 24.**

ముంచంగిపుట్టులో మంగళవారం రాత్రి ఈదురు గాలులకు భారీ వృక్షం విరిగిపడి విద్యుత్ స్తంభం నేలకొరగగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాత్రి సమయం కావడం, ఆ సమయంలోఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. పెనుగాలికి మండల కేంద్రం పరిధిలో గల వాటర్ ప్లాంట్ వద్ద ఉన్న భారీ పనస చెట్టు విద్యుత్ స్తంభాల మీద వీరిగి పడటంతో విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. దీనివల్ల కరెంట్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇవే కాకుండా కొత్త సుజనకోట గ్రామంలో, పోలీస్ స్టేషన్ పరిధిలోను వృక్షాలు నేల కులాయి. దీనివల్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో మంగళవారం రాత్రి మండలంలో అంధకారము అలుముకున్నాయి. విద్యుత్ సిబ్బంది తెల్లవారుజాము నుండి విద్యుత్ స్తంభాల పైన పడిన చెట్లను తొలగించేందుకు నిమగ్నమై భారీ వర్షానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భయంకరమైన వాతావరణంలోను విద్యుత్ పునరుద్ధరణ చేసి బుధవారం సాయంత్రానికి మండలంలోని కొన్ని ప్రాంతంలో విద్యుత్ సరఫరా చేశారు. విద్యుత్ పునరుద్దరణకు అహర్నిశలు కృషి చేస్తున్న విద్యుత్ సిబ్బందికి మండలవాసులు అభినందిస్తున్నారు.

# పిల్లలను సంరక్షించండి పిల్లలను చదివించండి

## బేటీ బచావో -బేటీ పడవో కార్యక్రమం పై గ్రామాల్లో అవగాహన



**కొయ్యూరు,పెన్ పవర్ జులై 24**

పిల్లలను సంరక్షించండి -పిల్లలు చదివించండి అంటూ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో గ్రామాల్లో ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కొయ్యూరు ఐసీడీఎస్ పి ఓ విజయకుమారి, సూపరవైజర్ సునీతా ఆధ్వర్యంలో బుధవారం మర్రిపాలెం సెక్టర్ పరిధిలో నిమ్మలపాలెం, తులబాలగెడ్డ, గొప్పువీధి, మర్రిపాలెం గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్ల ను సందర్శించిన పి ఓ ఆయా గ్రామాల్లో పిల్లలు తల్లిదండ్రులతో అవగాహన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వంద రోజుల పాటు నిర్వహించే ఈ ప్రత్యేక అవగాహనా కార్యక్రమం లో గర్భవతులు, గర్భిణీలు తీసుకునే జాగ్రత్త లు, గృహ సందేశాలను, ఆరోగ్య సంరక్షణ పై వారికీ వివరించారు. అనంతరం గ్రామాల్లో పుట్టిన పిల్లలను ఆరోగ్య వంతులుగా సంరక్షిణ కల్పించటంతో పాటు, వారికీ విద్యా బుద్దులు నేర్పించాలని అన్నారు. దీనిలో భాగంగా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని, మూడేళ్లు దాటినా వారిని ప్రాథమిక పాఠశాలలకు పంపించాలని తెలియజేసారు. ఏ ఒక్కరూ నిరక్షరాసులు కాకూడననే ఉద్దేశ్యం తో ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి సౌకర్యం సదావకాశం ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని పి ఓ విజయకుమారి వారికీ అవగాహనా కల్పించారు.వంద రోజులు ఈ బేటీ బచావో -బేటీ పడావో మండలం లో ప్రచారం చేయనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమం లో సెక్టర్ సూపరవైజర్ సునీతా అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.